
శుభమస్తు.

# శ్రీ పోలిపిల్లి అమ్మవారిదండకము.




ఇది

శ్రీమదచలగురు

శ్రీశివరామదీక్షిత పారంపరేయులగు శ్రీపదిరి

రొంగల సన్న్యాసాచార్యస్వామివారి

ప్రియశిష్యుడును, విజయనగరవాస్తవ్యుడునగు

తాటిపూడి సూర్యయాఖ్యునిచే

రచియింపబడినది.

---

విజయనగరము.

శ్రీవేదవ్యాస ముద్రాయంత్రమున ముద్రితము.

---

1920.

దీని వెల రు 0-1-0.

శుభమస్తు

# శ్రీ అమ్మవారి దండకము

హ్రీంకారి, ఓంకారి, ఝంకారివై నీవుపోల్ప
[illegible]గా వెలసి ప్రైడంబయుననామధేయంబునన్నీవు
మహాకాళివయినావె మహాశక్తి స్వరూపమహిమ
అన్జూపవే, అకార ఉకార మకారములు జేసి ర
క్షించుచున్నావె, శిక్షించుచున్నావె, భక్షించు
చున్నావె స్వప్నముల్ కల్పవే, కల్పనల్ జేశేవే
[illegible]ల్లో ముంచేవే ఆటలుః ఆడేవే, పాటలున్
పాడేవే, బాటలున్ జేశేవే, బ్రహ్మాండభాండంబు
లాన తరుః నీదుసదియింట మీదుండ వ్రాహ్మ
మున్ పోహాలుః గావించుచున్నావు హాహాహా
హాహాహా నిన్నెంతగానేనువర్ణింతునే, తల్లియిం
కన్ మరిః దెల్పుదున్ దల్లి నీనామధేయంబులన్
[illegible] వరియాయనామంబులన్ నీవు వర్ణించుచు
న్నావు సాష్టాంగదండప్రమాణంబు శేయుంబా, ఓ
[illegible] మాయంబా దిగంబరీ వేష ధరియించి మహి
[illegible] ధరియించి శక్తివై యుక్తివై రక్తివై
[illegible]చున్నావె, [illegible]

చి ధరియించి వరియించి యెట్లులున్ వేదలున్
రెట్టించుచున్నావు వాంతులున్ భేదులున్ బాధ
లున్ బెట్టేవు దగ్గులున్ జబ్బులున్ నుబ్బులోదిం
చేవు కండలున్ పేగులున్ కంప్లాడిబీ కేవు శల్య
ముల్ నరములున్ కీళ్లన్నికట్టేవు సల్పులున్ పొ
ల్పులున్ మెల్పులున్ పెట్టేవు ముత్యాంబులంతో
డుగు ముదమొప్ప తోడిగించి యెరుపులున్ తె
రపులున్ మరుపులున్ గలిగించి కాకేబరంబంతక
న్నంబులన్ బెట్టి, నల్లులున్ మల్లెలున్ కుళ్ళులు
గల్పించి నిద్రహారంబులన్ భద్రంబుగానివక ఈ
రీతిగానీవు బాధలున్ పెట్టించి కట్టించి మట్టించి గి
ట్టించి మహాభూతజాలంబులకునీవుహారంబుగావిం
చుచున్నావె, నాతల్లినాతల్లినాతల్లి, నిన్నెంతగా
నేను కొనికూడుదునె తల్లి ధూప దీపంబులన్
గండదీపంబులన్ పంచకజ్జంబులన్ సల్మాగుదచ్చె
రె పిండంబయిచ్చెర పయిగాను సంత్రబాలు నను
సలున్ యిత్తురే వేపలున్ తోటలున్ నీటంబు
గానీకువాటంబుగా జేసి మొక్కులున్ ఇచ్చి శాం
తించు శాంతించు శాంతించు నాతల్లి యింకన్ మ
రిందెల్పుదుంతల్లి పోల్పెల్లో నీవు వస్త్రంబులన్

స్థాపితంబయిన ప్రాకారమున్నివ్వ వెలశేవ్వ కళశే
వ్వమొలశేవ్వ వైడూర్యంబ హంకారిములు చేసి పట్టుపీ
తాంబరము వలువలునుపాటించి చుట్టు పయ్యెద
కొంగు సూటిగాఁ ధరియించి తేటగల్గిన మేటిల
క్ష్యంబుసంజూచి నీటంబుగాఁ చీర ముస్తాబుగావిం
చి కాళ్ళకుఁ కడియాలు అందెలుఁ ధరియించి
పాంజేబులును పెస్తసయిడి గొలుసులతల్లి ధగధగ
ల్గధగల్ ధగధగల్ మెరపించి కరమునన్ మురి
కీలు కింకిణంబులు యుంకి శెలమురుగులు తల్లి
పొంకంబుగన్ దాల్చి దండిగా దండలుఁ దండక
షయంబులున్ నెంజుగా శృంగార మంతయుఁ
గావించి మువ్వాలర్ద్రాణంబు తీరుగా తీయించి స
న్నంపునకుముగాఁ సరిజూచి పైడంబ నీటంబు
గాఁ మేటివాటంబుగాఁ బెట్టి పచ్చపుష్పాల రవి
స్వచ్ఛంబుగన్ దీసి యిచ్చెతోయారవిక శృంగార
ముం జేసి స్వచ్ఛంబుగన్ రవికె యిష్టంబుతోఁ తొడి
గి పెద్దకాసుల పేర్లు కంఠంబునన్ వేసి చిన్నకాసు
ల పేర్లు నీటంబుగాఁ దీసివాటంబుగాఁ మేటికంఠం
బునన్ వేసి పలకసరి పేటలుఁ పట్టుపలగాదీసి దం
డిగా మెడనిండ మెండుగాగిలించి వరనాశికస్ను వ

త్తు వసరుగా ధరియించి కన్నాలన్ పెక్కించి ము
క్కునన్ నెక్కించి ముత్యపు శిలల నిమ్మి వేషు
కతో క్రీడించి చోక్కంబుగన్ కమ్మి ముఖ్యం
బుగన్ ముందు తిప్పించి ముప్పించి నప్పించి నా
తల్లి చెవులపువ్వులతల్లి శీఘ్రంబుగన్ తెచ్చి విలు
వయినవస్తువుల్ స్వచ్ఛంబుగాదీసి వజ్ర వైడూర్య
ముల్ వనరయిన కెంపులన్ చెవులకున్ సరిజూ
చి స్పష్టంబుగన్ బెట్టి నెష్టకుంకమబొట్టునిష్టగన్
దిద్దించి కండ్లకాటుక బెట్టి కలకంఠి వైనీవు ముక్కు
రాగిడితీసి శిరసుకున్ ద్రిప్పించి పాపిటబిండియల్
పసిడివస్తువులన్ని స్వస్తంబుగన్ బెట్టి సత్యంబుగన్
నీవు మహాంకాళిరూపంబునన్ తల్లివర్తించుచున్నా
వు యీరీతిగా నీవు వర్తించుచుంటేను వెఱ శేరు
జడి శేరు మురశేరునాతల్లి యీరూపముల్ విడచి
యేరూపముల్ లేక సోహంబునన్ నీవు చక్షుస్థమ
ధ్యంబునన్నీవు సత్యమై నిత్యమై నృత్యమై బ్రి
హ్మదులన్ నీవు బహుమాయలుం బెట్టి చిక్కించు
కొన్నావు చొక్కించుకున్నావు మ్రొక్కించుకొ
న్నావు ముల్లోకముల్నిపుపాలించుచున్నావు మ్రొ
క్కులందెచ్చేరు గయికొమ్ము నాతల్లి కోర్కెలున్

పందులున్ మేకలున్ గొఱ్ఱెలున్ బహుచోద్య
మయినట్టి పక్షులున్ బంధించి గ్రంచేరె నాతల్లి
రక్తంబులన్ నీవు పాపంబులన్ జేసి మాపాపముల
నెల్ల భస్మంబుగావించి మమ్మేలి రక్షించు మాసాం
కాళి ఓంకాళి ఓంకాళివయి నీవు చిన్న భూతంబు
లన్ పెద్దభూతంబులన్ పంచభూతంబులన్ సృ
ష్టించి ప్రపంచమంతయున్ నీవెల్ల దండిగన్ నిం
డియున్ నిండుగా యున్నావు మహాభూతజాలం
బు వాలంబులతు నీవుహారంబుగావించి భూతంబు
లన్నీవు ఖండించి మర్దించి చెండించి మాకరువు
దీరంగ మాకష్టముల్ యెత్తి మాబలువులుందించి
మమ్మేలిరక్షించి మహాశక్తివయి నీవు ముల్లోకముల
మధ్య మంత్రులమ్మగురిన్ మరిగూడికానినీవుసూ
ర్యచంద్రాదులన్ లగాములం జేసి సోహంబుయ
నియేటి చబుకున్ చేబూని మహిషాసురుని మీ
దికిన్ దండుయెత్తేవే మహాశక్తిస్వరూప మహి
మలంజూపించి మోపించి మరపించి మదించి వే
శేవు నిస్సంగ సస్సంగ అస్సంగమైనీవు అల్లకల్లో
లముల్ యెల్లలోకంబులన్ గావించుచున్నావు
అంతటన్ యింతటన్ యెంతటన్ జూచినా

నీ మహిమలే గాని యే మహిమలున్ లేవు కా
పాడి రక్షించు మహాకాళి మాతల్లి సాష్టాంగ
దండంబులనీ నీకు యిష్టంబులతో జేతు కష్టం
బులన్ బాపు స్పష్టంబుగను యిందు మహా
భూతజాలంబు వాలంబులను నీవు ఆలించిపాలిం
చి యేలించుచున్నావు వేపాకు వస్త్రముల చిత్రంబు
గానీకు. శేషలున్ యెక్కించి దండిగా ప్రభలతో
రథములను గట్టించి మహిషంబులన్ యింక మర్దించి
వేసేరు కాపాడిరక్షించు మమ్మేలు ఓంకారి హ్రీం
కారి ఝంకారి నీదూతలున్ నీవునరి కేర్చుకోతల్లి
అండలున్ కుండలున్ మెండుగా మేనెల్ల కాయిం
చి పూయించి మేయించినాతల్లి బాధించుచున్నా
వు నీబాధలున్ ఓర్చనరులకును తరమౌనె రక్షిం
చు రక్షించు రక్షించునాతల్లి హరిహరాబ్రహ్మా
ది త్రిమూర్తులను నీవు బహుమాయలను బెట్టి
బాధలను బెట్టేవే నీబాధలున్ వారుభరియించ
గాలేక పాతాళలోకంబు పరుగులున్ పారేరె నీ
బాధలున్ వారు భరియించలేనపుడు నరులెంతటి
వారె నీబాధలున్ పొంద నీదూతలున్ నీవుహా
రంబుగావించి వప్పించి మెప్పించి రప్పించునాతల్లి

రక్షించు రక్షించు రక్షించు పైడంబా నీదూత
లున్ వచ్చి మంచంబునన్ చుట్టి బహుభాధలున్
పెట్టి దండించుచున్నారు దిక్కెవ్వరేతల్లి అబ్బబ్బ
అబ్బబ్బ అబ్బబ్బ నాతల్లి యీభాధలున్ పొంద
నేరనే వశమా నెతాపంబులన్ బెట్టిదహించు
చున్నావు ఆపంబులన్ బెట్టిఆడించుచున్నావు లో
పంబులన్ పెట్టిపొంగించుచున్నావురూపంబులన్నీ
వునిరూపులన్ జేసిరక్కులన్ పొక్కులన్ పక్కులన్
మేనెల్లనిండించి పండించి ఎండించినాతల్లి నే
న్నముద్దలులాగు యెగ్గిరించుచున్నావు యీరీతి
గావించ ధర్మంబుగాదమ్మ నామనవిఆలించిపాలిం
చి యేలించినీదూతలున్ వచ్చి వెరపించి కరపించి
మరపించి నాతల్లి నీరీతిగావచ్చి బహుదిక్కులన్
బెట్టియీడ్చేరుపాడ్చేరు మాడ్చేరునాతల్లి అరుగ
రుగావచ్చేరు పాన్పున్ చుట్టేరులాగేరు పీకేరు
మేనెల్లకలిపేరు కత్తుల్ తెచ్చేరు మేకలున్ కో
సేరు బుర్రలన్ తెచ్చేరు పాన్పునన్ పెట్టేరు రక్తప
త్రాంబులన్ ధరియించికొందరున్ చంకదుడ్లనుపట్టి
పాన్పునన్ కొందరున్ బహుబాధలున్ బెట్టిభాదిం
చుచున్నారు మాదిక్కునీవమ్మ మమ్మేలిరక్షించి

మాచిక్కులన్ నేను నిక్కంబుగన్ నీవు కన్నులన్
కనవమ్మ కంచుఘటములునీకు కానుకలుయిచ్చే
రే చలివిడివడపప్పు పానకంబులతోడ భేరీమృదం
గాదివాయిద్యములు మ్రోగ సానిమేళాలందుచ
క్కగానాడంగా చలిఘటంబులతోడ సన్నాహ
ములుజేసి సద్గురుసున్ దెచ్చేరే నీటంబుగా తల్లి
గుండంబులన్ నీకు వండిగ త్రవ్వించి పొంగుగా
కల్పయుగ పొంకంబుగాపర్చి అగ్నియుగ దరి
కొల్పి మంటలుగ గావించి పసుపులుగ కుంకాలు
లక్కభరిణెలు బహుగ మందుగుండులుమంచిమా
తాబలుగ తల్లి కాల్చేరు పేల్చేరు పొంకంబుగా
యిందు ఘనమైన సంబ్రాలు గొప్పగ గావించి
హారంబుయిచ్చేరు ఆనందమున్ పొంది నీదూత
లుగ నీవు అదిలించి గదిలించి బండారముల్ నీవు
దండిగ యెత్తించి మహాశక్తిస్వరూప మహిమ
లున్ జూపించి నీదర్శనంబులగ నీటంబుగా నిచ్చి
నీదూతలుగ తల్లి మరలించి వెడలించి నిర్మాల
ముగ జేసి రక్షించు రక్షించు రక్షించు పైడంబా
యీరీతిగా నీవురక్షించకుండినను నిష్టూరములువ
చ్చు నిందలున్ వచ్చునె దూషణల్ భూషణల్

దూషించి వేశెదు యివియెల్లనీకేల పాన్పునఁ బడున
జేరి పవళించి యున్నట్టి బాలకుఁ జూడుమిదా ఆ
యాసములుచేత అల్లాడుచున్నాడు కష్టంబులఁ
చేతకడుమూడి యున్నాడు ప్రాణంబులున్ లేక అర్థి
పోయున్నాడు ఛేదుతో మగులతల్లి యేకంబుగన్
తొడిగి బహుబాధలఁ బెట్టి బాధించుచున్నావు
అల్లరుల్ నీకేల ఆగుమీనాతల్లి ఖండితంబుగ జె
ప్పివినిపింతునాతల్లి యీరాత్రియుఁ వేడు నిన్నుం
దునఁ నీవు సీవర్నవచ్చి యీబాధలఁ దీసివేసి
తేనిన్నునే పిల్చేరుకొల్చేరు పిల్చేరునాతల్లి ఆటం
కములుజేసి అల్లరుల్ జేసితే పిలువరెక్కొలువరెవి
లువరెనాతల్లి నరతోటనుఁ నీవు రక్షించకుంటే
ను దూపంబులఁ నీకు హారమెవరిచ్చేరు కాపాడిర
క్షించు నరతోటనుఁ నీవు అహ్లాదకరమైన నీ
దూతలుఁ నీవు ఆలించి పాలించి యేలించినాతల్లి
పొలిమేరదాటమ్మ పొందుగావినవమ్మ అవిగవిగో
మొక్కులున్ గ్రక్కునఁ యిచ్చేరు కాపాడిరక్షిం
చు నన్నేలినాతల్లినామనవివినవమ్మ ఆనందమున్
జెంది నీతొత్తులఁ నీవు అతివేగమునవెళ్ళి హారం
బులఁ నీవు పరిపూర్తిగఁ మెక్కి ఆనందముఁ

10806